క్లుప్తంగా...

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



అంబేడ్కర్‌కు పూలమాల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఘట్‌కేసర్: ఆదివాసీల హక్కుల కోసం కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేడ్కర్‌ను గుర్తు చేసుకోవడం మన బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, తోక బాలయ్య, మీసాల రాజేష్, ఎస్.బాలాజీ, బొడ్డు నర్సింగ్‌రావు, జహీరుద్దీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రూ.16.73 కోట్లు పట్టివేత

- రూ.28.51 కోట్ల విలువైన ఆభరణాలు స్వాధీనం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్





సాక్షి,మేడ్చల్ జిల్లా: శాసనసభ ఎన్నికల దృష్ట్యా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో చేపట్టిన తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.16.73 కోట్ల నగదుతో పాటు రూ.28.51 కోట్ల విలువ చేసే బంగారు, వెండి, ఇతర ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖకు సంబంధించి 1,503 లీటర్ల మద్యం పట్టుకోవటంతో పాటు 298 కేసులు నమోదు చేసి, 200 మందిని అరెస్టు చేశామన్నారు. ఎన్నికల నియమావళిని అనుసరించి రూ.50 వేల కన్నా ఎక్కువ నగదు తరలించరాదని, ఈ విషయంలో అధికారులకు సహకరించాలని గౌతమ్ పేర్కొన్నారు. పట్టుకొన్న నగదు, ఆభరణాలను తిరిగి పొందటానికి సంబంధిత రసీదులు, తగిన సాక్ష్యాలతో జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలన్నారు.

సరైన పత్రాలు ఉండాలి..

- అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్లే వారు సరైన పత్రాలతో నగదు తీసుకెళ్లాలని గౌతమ్ సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకునేందుకు గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి శ్రీనివాసమూర్తి (9100115724), డీటీవో నర్సింహా రావు (77999–34204) జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పద్మజా రాణి(73309–99280)ను సంప్రదించాలని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచటం లక్ష్యంగా పండుగల వేళ అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కలెక్టర్ పి.గౌతమ్ పేర్కొన్నారు. ఓటు నమోదు కార్యక్రమానికి ఈ నెల 30 వరకు అవకాశముందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

రాజకీయ రిటైర్మెంట్‌కు మల్లారెడ్డి రోజులు లెక్క పెట్టుకోవాలి

- ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సాక్షి,మేడ్చల్ జిల్లా: రాజకీయ క్షేత్రంలో రిటైర్మెంట్ కోసం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి రోజులు లెక్కపెట్టుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణకు ఆదాయ వనరులను అందిస్తున్న మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయ ఓనమాలు తెలియని వ్యక్తి మల్లారెడ్డి అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఆదివారం జిల్లా ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారం, డబ్బు బలంతో ప్రజలను మభ్యపెట్టి గెలిచి అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించాలని భ్రమ పడుతున్న మల్లారెడ్డి నుంచి మేడ్చల్ ప్రజలను విముక్తి చేసేందుకు ఆయన ఐదేళ్ల పరిపాలనా వైఫల్యాలపై చార్జిషీట్ రూపంలో బీజేపీ సమరశంఖం పూరిస్తోందన్నారు. ఏడాదికి రూ. 5 కోట్ల చొప్పున రూ. 25 కోట్ల నియోజకవర్గ అభివృద్ధి నిధులకు ఇప్పటి వరకు మంత్రి మల్లారెడ్డి వివిధ పనుల కోసం ఖర్చు చేసింది రూ.1.9 కోట్లు మాత్రమే అన్నారు. వేగంగా విస్తరిస్తున్న నగర శివారు మేడ్చల్ నియోజకవర్గానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అభివృద్ధి నిధులు మంజూరు చేయించకుండా హాస్య నటుడిలా వ్యవహరిస్తున్న మంత్రి మల్లారెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఛార్జ్‌షీట్‌ను నియోజకవర్గం ప్రజల ముందు ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో పట్నం నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వంశీధర్ రెడ్డి, అశోక్, గణేష్, వినయ్ కుమార్, కాడే శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పూజలు

మేడ్చల్: మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి విజయం సాధించాలని కోరుతూ మండల బీఆర్ఎస్ నాయకులు కోమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గౌడవెల్లి మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, పలువురు నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు.

సద్దుల బతుకమ్మ.. సల్లంగ సూడమ్మ



బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పూడూర్‌లో బతుకమ్మ వేడుకల్లో మహిళల ఆటపాటలు

మేడ్చల్ మండలంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు గునుగు, తంగేడు, కట్ల, చామంతి, బంతి లాంటి వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను తయారు చేశారు. గ్రామాలలో ప్రధాన కూడలిలో బతుకమ్మలను పెట్టి ఆడిపాడి చెరువుల వద్దకు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు.

–మేడ్చల్ జోన్ బృందం



పోచారంలో ఎస్వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



అంకుషాపూర్‌లో సద్దుల బతుకమ్మలో మహిళలు



అంకుషాపూర్‌లో..



జవహర్‌నగర్‌లో బతుకమ్మలతో మహిళలు





బతుకమ్మతో మేయర్ మేకల కావ్య



రాంపల్లిలో..



లక్మాపూర్‌లో బతుకమ్మ వేడుకలు...



శ్రీరంగవరం లో..



బాబాగూడలో...



అంకుషాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

దుర్గమ్మా.. పూజలందుకోవమ్మా



గడి మైసమ్మఅమ్మవారు..



చీర్యాల గ్రామంలో..



దుర్గాదేవి అలంకరణలో..



చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో కొలువైన అమ్మవారు



అంకుషాపూర్‌లో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



పూజల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



వివిధ రూపాల్లో..

దేవీ నవరాత్రి ఉత్సవాలు మేడ్చల్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లో వెలిసిన అమ్మవార్లు రోజుకొక రూపంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. పలు మండపాల వద్ద అన్నదానాలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో ఆయా ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటోంది.

–మేడ్చల్ జోన్ బృందం

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఆంజనేయులు



ఘట్‌కేసర్: కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శిగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి చెందిన ఉల్లి ఆంజనేయులు యాదవ్ నియమితులయ్యారు. పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదివారం ఆయనకు నియామకపత్రం అందజేశారు.

ప్రజా సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

మల్కాజిగిరి: ప్రజా సంక్షేమమే కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్‌గూడ లేక్ పార్కు, పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసారి మేనిఫెస్టోలో పేదలకు పెద్దపీట వేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ఇన్‌చార్జ్ జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్ మురుగేష్, వెంకన్న తదితరులున్నారు.

మల్కాజిగిరి ఏసీపీకి స్వల్ప అస్వస్థత

ఉప్పల్: మల్కాజిగిరి ఏసీపీ ఆకుల శ్రీనివాస్‌రావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. ఏసీపీ విధుల్లో ఉండగానే తన కార్యాలయంలో అస్వస్థతకు గురైనట్లు సమాచారం. స్వల్పంగా గుండెపోటు వచ్చినట్లు అనుమానంతో సిబ్బంది ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు సన్నిహితులు వివరించారు.

సంక్షేమ పథకాలతోనే బీఆర్ఎస్ విజయం



మాట్లాడుతున్న భద్రారెడ్డి

ఘట్‌కేసర్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. ఆదివారం ప్రతాపసింగారం చౌరస్తాలో జరిగిన బూత్‌స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, కొండల్‌రెడ్డి, సర్పంచులు కొంతం వెంకట్‌రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు రాములు గౌడ్, భిక్షపతి గౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మంకం రవి, ఆశీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకునేలా చూడాలి



రూట్‌మార్చ్‌లో సీఐఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది

అల్వాల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేలా చూడాలని అడిషనల్ డీసీపీ మేడ్చల్ జోన్ ఇక్బాల్ సిద్ధికి నూతన పారా మిలిటరీ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలతో మమేకమై ఇబ్బందులు లేకుండా మసులుకోవాలని వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు భయపడకుండా వారికి సహకారం అందించాలని, ఆందోళన చెందకుండా ఉండేందుకే రూట్ మార్చ్‌ను చేపట్టామన్నారు. పేయిట్ బషీరాబాద్ ఏసీపీ రఘునందన్‌రావు, మేడ్చల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఏకే సింగ్, అల్వాల్ సీఐ ఆనంద్ కిషోర్, డీఐలు ప్రమోద్‌కుమార్, ప్రశాంత్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.